కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 10 నవంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 221, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## సాగర్ డ్యామ్‌పై మళ్లీ వివాదం

ఇక్కడ మీకేం పని అంటూ తెలంగాణ అధికారులను నిలదీసిన ఏపీ అధికారులు



2

సమగ్ర సర్వేపై...

## సవాలక్ష డౌట్లు

సమగ్ర సర్వేలో సిబ్బందికి చేదు అనుభవాలు
ఎన్యుమరేటర్లపైకి కుక్కలు వదిలిన యజమాని



2

విజయవాడలో సీప్లేన్

## పర్యాటకం ప్రారంభం



సీ ప్లేన్‌లో మంత్రులతో కలసి శ్రీశైలం చేరుకున్న సీఎం
టీటీడీ తరహాలో శ్రీశైలం అభివృద్ధికి ప్రకటన
ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

2

## పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న మోడీ

మోడీ ప్రచారంలో అబద్ధాలను చెప్పడం ఆపాలి
అప్పటి వరకు నిజాలు చెబుతూనే ఉంటాం
మహారాష్ట్ర ప్రచారంలో సీఎం రేవంత్



**ముంబై, నవంబర్ 9(నిఘా న్యూస్):** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్ధాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నెర వేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ..మిగతా 2లో

కొనుగోలు కేంద్రాలలో...

# మొలకెత్తుతున్న ధాన్యం

## ట్రాన్స్‌పోర్టు, బస్తాలు, సుతిలి హమాలీ చార్జీలు మొత్తం కేంద్రమే చెల్లిస్తుంది



సివిల్ సప్లయ్స్ సహా ఐకేపీ వారికి కేంద్రమే కమిషన్ ఇస్తున్నది

రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం
మొలకెత్తుతున్న ధాన్యాన్ని చూసైనా రేవంతుకు సిగ్గు అనిపించడం లేదా
20 రోజులైనా ధాన్యం కొంటలేదని మంత్రికి ఫిర్యాదు
కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించక పోవడంపై ఆగ్రహం
జిల్లా కలెక్టర్‌కు కేంద్రమంత్రి ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్
వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కిషన్‌రెడ్డి

**భువనగిరి నవంబర్ 9 (నిఘా న్యూస్):** 25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజుల్కెనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్‌పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్ హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా అంత నిర్లక్ష్యమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయక పోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మండలించారు.



కాంగ్రెస్ గెలిస్తే ఢిల్లీకి

## ఏటీఎంగా మారుతుంది

370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ
దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**ముంబై, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసల్కెనది కాదని, నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని ..మిగతా 2లో

## పోలీస్ వ్యవస్థను బెదరిస్తున్న జగన్

సోషల్ మీడియాలో వికృత పోస్టులపై పవన్ ఆగ్రహం

**అమరావతి,నవంబర్ 9 (నిఘా న్యూస్):** పోలీసులను మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి బెదిరిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట ప్రభుత్వ పెద్దలు, వారి కుటుంబసభ్యులపై సోషల్ మీడియాలో వికృత పోస్టులు ..మిగతా 2లో





## ప్రజాపాలన విజయోత్సవాలు

నెహ్రూ జయంతి నుంచి సోనియా బర్త్‌డే వరకు నిర్వహణ
భట్టి అధ్యక్షతన కమిటీ భేటీ

2

## కేటీఆర్‌ను అరెస్ట్ చేయిస్తానని రేవంత్ లీకులు

రేవంత్ తాటాకు చప్పళ్లకు ఎవరూ బెదరరు
ప్రశ్నించే గొంతుపై దాడి చేయాలని కుట్రలు
నర్సాపూర్ విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు



2

వాన్ని లోపలేద్దాం... వీన్ని లోపలేద్దాం

# అంటే కుదరదు

మళ్లీ వందశాతం అధికారంలోకి రావడం ఖాయం
11 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నారు
పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సీఎం కేసీఆర్



**గజ్వేల్ నవంబర్ 9 (నిఘా న్యూస్):** ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని ..మిగతా 2లో


నన్ను చంపినా సరే

# పోరాటం ఆపను

దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను
అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన



**హైదరాబాద్ నవంబర్ 9 (నిఘా న్యూస్):** నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో ..మిగతా 2లో




నామినేటెడ్ రెండవ

## జాబితా విడుదల

బీసీ అగ్రకులస్తులకు తాంబూలం

**అమరావతి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** నామినేటెడ్ పదవుల రెండో జాబితా విడుదల్కెంది. శనివారం ఉదయం నామినేటెడ్ పదవుల సెకెండ్ జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 59 మందితో నామినేటెడ్ పోస్టులను విడుదల చేస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. నామినేటెడ్ పదవుల జాబితాలో బీసీలకు అగ్రతాంబూలం అందింది. అలాగే పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభించింది. గత ఎన్నికలలో సీట్లను త్యాగం చేసిన వారికీ ఈ జాబితాలో ప్రాధాన్యత లభించింది. టీడీపీ నుంచి పట్టాభి , ఉండవల్లి శ్రీదేవి, ..మిగతా 2లో

## సాగర్ డ్యామ్‌పై మళ్లీ వివాదం

**నల్లగొండ నవంబర్ 9 (నిఘా న్యూస్):** నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద రీడింగ్ విషయంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదం చెలరేగింది. శనివారం ఉదయం సాగర్ కుడి కాలువ వాటర్ లెవల్స్ తీసుకోవడానికి తెలంగాణ అధికారులు వెళ్లారు. దీంతో ఆంధ్ర అధికారులు వారిని అడ్డుకుని, ఇక్కడ మీకేం పని అంటూ నిలదీశారు. నీటి విడుదలకు సంబంధించిన లెక్కలు చెప్పేది లేదని, రీడిరగ్ తీయొద్దంటూ అడ్డుకున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలంగాణ ఇరిగేషన్ అధికారులకు, కేఆర్ఎంబీ సమాచార గ్రూపులతో పాటు అధికారులకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ ఇరిగేషన్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులను కేఆర్ఎంబీ అధికారులు సర్దిచెప్పారు. గతేడాది నవంబర్‌లో నాగార్జున సాగర్ డ్యామ్‌పై తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం తలెత్తడంతో ఏపీ, తెలంగాణ పోలీసులు డ్యామ్‌పై పెద్దఎత్తున మోహరించారు. డ్యాం పై కంచెలు వేసి ఇరువైపులా భారీగా బలగాలను దించడంతో యుద్ధ వాతావరణం నెలకొన్నది. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ నవంబర్‌లోనే ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం విశేషం.

## ప్రజాపాలన విజయోత్సవాలు

**హైదరాబాద్ నవంబర్ 9(నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏడాదిగా చేసిన పనులను ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. 'ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం' అని తెలిపారు.

## పోలీస్ వ్యవస్థను బెదరిస్తున్న జగన్

మొదటి పేజీ తరువాయి...

పెడుతున్న వారిని ఆయన సమర్థిస్తున్నారని ధ్వజమెత్తారు. అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను పోలీసులు అరెస్టు చేస్తే వారిపై ప్రతీకారం తీర్చుకుంటామనేలా జగన్ మాటలు ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన కార్పరేషన్ ఛైర్మన్లతో నిర్వహించిన సమావేశంలో ఫ్యాన్ పార్టీ అధినేతపై పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ' ఏపీ పోలీస్ వ్యవస్థను మాజీ సీఎం జగన్ బెదిరిస్తున్నారు. గత ముఖ్యమంత్రి ఇటీవల మీడియా సమావేశంలో పోలీసులను బెదిరిస్తున్న తీరును మనమంతా చూశాం. తమను అరెస్టులు చేస్తే సప్త సముద్రాలు దాటి వచ్చి పగ తీర్చుకుంటామన్నట్లు మాట్లాడుతున్నారు. ఇది కచ్చితంగా పోలీస్ వ్యవస్థను బెదిరించడమే. సోషల్ మీడియాలోన్కెనా, మీడియా ముఖంగాన్కెనా పద్ధతిగా మాట్లాడటం నేర్చుకోవాలి. మీరు (జనసేన కార్పరేషన్ ఛైర్మన్లు) మాత్రం ఇష్టానుసారం సబ్జెక్టు లేకుండా వారిలా మాట్లాడొద్దు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలి. ఎక్కడా మాట మీరకుండా ముందుకు వెళ్లండి. వైసీపీ నేతలు పాలసీలపై మాట్లాడరు, కేవలం వివాదాలే కావాలి. మీరు మాత్రం పాలసీల మీద, పాలసీలపైనే చర్చలు చేయండి. అంతేగాని తప్పుడు వ్యాఖ్యలు చేయొ ముఖ్యంగా ఇళ్లల్లో ఉన్న మహిళలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయెద్దు. సబ్జెక్టుపై చాలా బలంగా మాట్లాడండి. ఏ సమస్య ఉన్నా నా పేషీ దృష్టికి తీసుకురండి. ఆ సమస్య పరిష్కారం అయ్యేలా తప్పనిసరిగా కృషి చేద్దాం. వైసీపీ నేతల్లా నీచంగా మాట్లాడాల్సిన అవసరం మనకు లేదు. ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించండి. తప్పు చేసిన వారిని నాయకుడే సమర్థిస్తుంటే నేతలు, కార్యకర్తలు అలా కాక ఇంకెలా తయారవుతారు. నాయకుడు అనే వాడు తప్పు చేసింది తమ వారే అయినా శిక్షించాలి. అలా కాకుండా వారే ప్రోత్సహిస్తే అంతకు మించిన దారుణం మరొకటి ఉండదు' అని అన్నారు.

## సమగ్ర సర్వేపై సవాలక్ష డౌట్లు

**ఖైరతాబాద్ నవంబర్ 9 (నిఘా న్యూస్):** కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న సిబ్బందిలో కొందరికి చెదు అనుభవాలు ఎదురవుతున్నాయి. కొందరు ఎన్యూమరేటర్లను ఇండ్లలోకి రాకుండా పలువురు దుర్భాషలాడుతున్నారు. ఐడీ కార్డులు లాక్కొని ఫొటోలు తీసుకుంటున్నారని వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించడం లేదంటున్నారు. ఇక హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఓ ఇంట్లో సర్వేకి వెళ్లిన మహిళా ఎన్యూమరేటర్లపై కుక్కలను వదిలారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అపురూప, రమ్యశ్రీ.. అరోరా కాలనీలో కుటుంబ వివరాలు నమోదు చేయడానికి ఓ ఇంట్లోకి వెళ్లారు. అయితే వారిని దుర్భాషలాడిన ఇంటి యజమాని, వారిపైకి కుక్కలను వదిలాడు. దీంతో భయాందోళనకు గురైనవారు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై విచారణ జరిపి సదరు యజమానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న మోడీ

మొదటి పేజీ తరువాయి...



పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారు. ఆయన అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడిరచాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ గెలిస్తే ఢిల్లీకి ఏటీఎంగా మారుతుంది

మొదటి పేజీ తరువాయి...

అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని,ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహీ పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని



మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ప్లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు

# విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభం

**విజయవాడ/శ్రీశైలం, నవంబర్ 9(నిఘా న్యూస్):** భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోందని. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. సీప్లేన్ ప్రయాణం. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని గుర్తు చేశారు. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు.తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం చేరుకున్నారు. సీ ప్లెయిన్‌లో విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన 45 నిమిషాల్లో శ్రీశైలం చేరుకున్నారు. పాతాళగంగ నుంచి రోప్‌వే ద్వారా ముఖ్యమంత్రి కొండపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం చేరుకున్న సీఎంకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి ఉన్నారు. ఉదయం విజయవాడలో సీ ప్లెయిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. డెమో ప్రారంభం అనంతరం చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. సీ ప్లెయిన్ ప్రారంభోత్సవ సందర్భంగా వివిధ రంగులతో బాణాసంచా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శ్రీశ్కెల ఆలయం, ఆలయ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మంత్రులు ఆనం రామనారాయణ, కందుల దుర్గేశ్, జనార్దన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు తీసుకొని ఒక నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అటవీ, దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్‌లు చర్చించి ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారని చెప్పారు. నివేదిక ప్రకారం తిరుమల తరహాలో శ్రీశైలం అలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా నివాస యోగ్యంగా ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్లు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. అలా చేస్తే ఆదాయం పెరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ విధనాల కారణంగా రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన భరోసా, మాపై పెట్టుకున్న నమ్మకంతో ఇప్పుడిప్పుడే వెంటిలేటర్ పైనుంచి బయపడ్డాం. ఈ రోజు కేంద్రంలో మనం అధికారంలో లేకపోయిఉంటే. పరిస్తితి దారుణంగా ఉండేదన్నారు.

# వాన్ని లోపలేద్దాం... వీన్ని లోపలేద్దాం అంటే కుదరదు

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనద్కెన శ్కెలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాట్కె 11 నెలలు పూర్తయ్యిందని ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్



ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా లేక మాటలతో కాలయాపన చేయడానికా అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగడని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. నిజానికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారు. ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాక పోవడంతో తీవ్ర న్కెరాశ్యానికి గురయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చి మాట్లాడిరది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

## కేటీఆర్‌ను అరెస్ట్ చేయిస్తానని రేవంత్ లీకులు



**మెదక్ నవంబర్ 9 (నిఘా న్యూస్):** రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కావాలనే కొందరితో కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తున్నానని లీకేజీలు పంపుతున్నారని ఆయన ఆరోపించారు. మీ అన్యాయాలను ప్రశ్నిస్తూ మోసాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే.. అది రాష్ట్ర ప్రజల మీద దాడి చేయడమే అని రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తా అని లీకులు రాయిస్తున్నారు. కేటీఆర్ ఏం చేసిండు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిండు.. రాష్ట్ర గౌరవం, ప్రతిష్టను పెంచిండు. ముంబ్కె, ఢిల్లీ, బెంగళూరును కాదని హైదరాబాద్‌కు పెట్టుబడులు తెచ్చిండు. ఐటీలో తెలంగాణను నంబర్ వన్‌గా చేసిండు. నువ్వేమో డైవర్షన్ కోసం కేసులు పెడుతా..? అరెస్టులు చేయిస్తా..? అని లీకులు ఇస్తున్నవ్. నీ లీకులకు, తాటాకు చప్పుళ్లకు ఎవడు భయపడడు. ఇవాళ కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే అది ప్రశ్నించే గొంతు మీద కుట్ర. ప్రశ్నించే గొంతు మీద దాడి. కేటీఆర్ నీ ప్రభుత్వాన్ని బట్టలు విప్పిండు. మీ అన్యాయాలను ప్రశ్నించిండు. మీ మోసాలను ఎండగట్టిండు. అందుకే నీవు కేటీఆర్ మీద పగ పట్టినవ్ కక్ష పెంచుకున్నవ్. కానీ ఈ దాడి ఒక్క కేటీఆర్ మీద కాదు.. ఇది రాష్ట్ర ప్రజల మీద, బీఆర్ఎస్ పార్టీ మీద దాడి, ప్రశ్నించే గొంతు మీద దాడిగా మేం చూస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు అప్రజా స్వామికం రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసి సీఎం, మంత్రులు గాలిమోటార్లలో చక్కర్లు కొడుతున్నారు. మూసీ దురావస్థకు కారణం కాంగ్రెస్, టీడీపీల పాలననే. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రజాబలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## నన్ను చంపినా సరే పోరాటం ఆపను

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా, అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

### ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా : కేటీఆర్

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం: హరీశ్‌రావు

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా ఇది ప్రజా పాలన కాదు,రేవంత్ మార్కు రాక్షస పాలన కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన,ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నామినేటెడ్ రెండవ జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి...

జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి సుబ్బారాయుడులకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు వరించాయి. డూండి రాకేష్ ఆర్యవైశ్య కార్పొరేషన్‌గా నియమితులయ్యారు. అలాగే బీజేపీ నుంచి మట్టా ప్రసాద్‌కు మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను కేటాయించింది. అలాగే గండి బాబ్జి, గొట్టిముక్కల రఘురామరాజు, ఆనం వెంకటరమణారెడ్డి, విజయకృష్ణ రంగారావు, కిడారి శ్రావణ్, చాగంటి కోటేశ్వరరావులకు కూడా కార్పొరేషన్ పదవులు వరించాయి.

## సాయినగర్ లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పర్యటన



**మల్కాజిగిరి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ వినాయక నగర్ డివిజన్ పరిధి సాయి నగర్ లో శని వారం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదులపై ఆమె వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. పరిష్కారానికి చొరవ చూపారు. బోర్ రిపేరు, కొత్త పోల్స్, త్రీ ఫేస్ లైన్స్, డ్రైనేజ్ మరమ్మత్తులు, త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరెంట్ డిపార్ట్మెంట్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు వాటర్ వర్క్స్ మేనేజర్లు కృష్ణ ప్రసాద్, ఉదయ్ ఈ కార్యక్రమంలో ఉన్నారు. అనంతరం సాయినగర్ గవర్నమెంట్ స్కూల్, అంగన్వాడీ సెంటర స్కూల్ దగ్గర పారిశుభ్య పనులు పరిశీలించారు. దోమల మందు రెగ్యులర్ గా ఉపయోగించాలని సంబంధిత అధుకారులకు ఫోన్ చేసి కార్పొరేటర్ మాట్లాడారు.
ఈ స్కూల్ వద్ద తరచుగా పోలీస్ పెట్రోలింగ్ కూడా చెయ్యాలని పోలీస్ సీఐ సందీప్ కు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఉపేందర్, కార్యదర్శి రమేష్, జగదీష్ చారీ, చంద్రమౌళి, వెంకటేష్, రమాదేవి, సుజాత, పద్మ, సుమతీ, సంగీత, సోమేష్, ధనరాజు, పందు, కృష్ణ, రాజేష్, ఓం ప్రకాష్, సాయి సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**ఉప్పల్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ సర్కిల్లోని ఉప్పల్, చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగం రెడ్డి వల్లపు శ్రీకాంత్ యాదవ్ పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి నల్లవెలి మహేష్ ముదిరాజ్ అస్లాం మేకల మధు తుమ్మల రాజేందర్ రెడ్డి, కిరణ్ వాహెద్ పాల్గొన్నారు


## రామంతపూర్ లో కుల గణన ప్రారంభం



**రామంతాపూర్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ పరిధిలో ఈ నెల ఆరో తారీఖున ఇళ్లకు స్టిక్కర్లు అంటించిన అధికారులు శనివారం సమగ్ర సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుతో పాటు కార్పొరేటర్ బండారు శ్రీవాణి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు సర్వేలు తప్పులు దొరలకుండా ఏ విధంగా చేయాలో అనే విషయాలపై జోనల్ కమిషనర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సముద్ర సర్వేకు ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇళ్ల వద్దకు వచ్చే సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని, కుల విషయంలో తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## అభివృద్ధికి పనులకు నిధులు మంజూరు చేయండి

### జలమండలి ఎండికి ఎమ్మెల్యే గూడెం విజ్ఞప్తి



**భారతి నగర్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భారతీ నగర్, రామచంద్రపురం, పటాన్చెరు డివిజన్లో పరిధిలో జలమండలి ఆధ్వర్యం లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు 13 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలని ఆ శాఖ ఎండి అశోక్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డివిజన్లో పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. బల్దియా పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు, పాత కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. వీటితోపాటు గతంలో జలమండలికి కేటాయించిన ఆర్ హెచ్ సి ప్రాంతంలో ఆసుపత్రి సేవలు లేనందున స్థానిక అవసరాల కోసం జిహెచ్ఎంసికి కేటాయించాలని కోరారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరాంరెడ్డి,
- మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి



**పెబ్బేరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరాంరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్నవడ్లకు క్వింటా లుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, గంధం రంజిత్ కుమార్, యుగేందర్ రెడ్డి, వెంకటేష్ సాగర్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు, శివసాయి, చిన్న కిష్టన్న,బాపన్ పల్లి రమేష్, దారపోగు వెంకటేష్,రమేష్ రెడ్డి,వేణు రెడ్డి, రాములు యాదవ్,బెర్కి అంజి,పిట్ట నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం

### బిఆర్.కె.ఫౌండేషన్ సభ్యులు బోల్లెద్దుల ప్రశాంత్



**కర్నూల్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రతిభ కలిగిన పేద క్రీడాకారుల కర్నూల్ పట్టణంలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో రోజులపాటు జరగనున్న ఈ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల షూటింగ్ బాల్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన బి.ఆర్.కె.ఫౌండేషన్ మెంబర్ బోల్లెద్దుల ప్రశాంత్ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ తండ్రి పేరు మీదుగా అన్నదాన కార్యక్రమాలు పేద క్రీడాకారులకు అవసరమైన వస్తువులు అందజేయడానికి ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 16 జిల్లాల నుంచి పాల్గొన్న రాష్ట్ర స్థాయి పోటీలకు తాము భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన న్యాయవాది జి.శ్రీధర్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడలు నిత్య సాధనం చేయడం వలన ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుందన్నారు. ప్రతిభ గలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎప్పుడు ముందుంటానని అని తెలిపారు. ప్రత్యేక అతిథి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత కల్పించాలని ముఖ్యమంత్రి రెండు శాతం నుంచి మూడు శాతానికి పెంచడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, పోటీల నిర్వాహకుడు నాగరాజు అసోసియేషన్ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి కిరణ్ కుమార్ సుభాన్ భాష మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న మంగళ కైశిక ద్వాదశి వేడుకలు

### కార్తిక మాసం విశిష్టతపై ప్రముఖుల చేత ప్రవచనాలు



**కర్నూలు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** కార్తిక మాస విశిష్టతపై కర్నూలు జిల్లా, మండల కేంద్రమైన ఓర్వకల్లు లోని శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థానం నందు, నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు ధార్మిక ప్రవచకులచే ధార్మిక ప్రవచన సప్తాహం, ప్రతిరోజు శివస్తోత్రనామ భజనలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను, బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 13వ తేదీ కల్లూరు మండలం, పర్ల ఎస్సీ కాలనీ, గూడూరులోని ఎస్సీ కాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం, నంద్యాల మండలం పొన్నాపురం, ఆళ్ళగడ్డ ఎస్సీ కాలనీలలోని శ్రీ చెన్నకేశవస్వామి, రామాలయం నందు మంగళ కైశిక ద్వాదశి వేడుకలు, మరియు 15వ తేదీ ఓర్వకల్లు, ఆళ్ళగడ్డ నందు కార్తిక దీపోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఋగ్వేద, జ్యోతిష్య పండితులు విరివింటి ఫణి శశాంక శర్మ, ఓర్వకల్లు మండల ప్రముఖులు యం. రాంభూపాల్ రెడ్డి, లింగం వెంకట కృష్ణయ్య, యం.గోవిందరెడ్డి, తోట కాంతారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కొవ్వూరు వెంకటేశ్వర్లు, సి.భాస్కర్ రెడ్డి, టి.శ్రీరామి రెడ్డి , సి.వి.రమణా రెడ్డి, పి.మాధవరెడ్డి, పార్థసారథి రెడ్డి, బి.ఎన్.కాంతయ్య, కె.వెంకట రామిరెడ్డి, కె.వెంగళ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు దమాం సురేశ్, ఎ.రమేశ్ శెట్టి, కొమ్ముచెరువు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం కోశాధికారి చిత్రాల వీరయ్య, కురువ అల్లాస్వామి, చలపతి రెడ్డి, చిన్న నాగేశ్, దామోదర్, ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో సుక్క సత్తయ్య వర్ధంత


### నివాళులు అర్పించిన కురుమ సంఘం ప్రతినిధులు



**ఉప్పల్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారుడు చుక్క సత్తయ్య వర్ధంతి సందర్భంగా కురుమ సంఘం ప్రతినిధులు సభ్యులు ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు జన్ని రఘు కురుమ, గోరిగే మల్లేష్ కురుమ, గౌరిగె ఐలయ్య కురుమ, గౌరిగి పెద్ద మల్లేష్ కురుమ, మోటి నరసింహ కురుమ, సోమ జంగయ్య కురుమ, గౌరిగె నరసింహ కురుమ, కురుమ సంఘం కమిటి సభ్యులు, అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, వైస్ ప్రెసిడెంట్ కొండ్ర హనుమంతు కురుమ, గౌరిగె బాల మహేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ ఉప్పల్ జోన్ అధ్యక్షుడు రేవు కిష్టయ్య కురుమ, ప్రధాన కార్యదర్శి చౌదర్పల్లి పర్వతాలు కురుమ, ప్రచార కార్యదర్శి కర్రె శ్రీనివాస్ కురుమ, సభ్యులు నర్రి మహేందర్ కురుమ, కోశీక సత్యనారాయణకురుమ, జన్ని సాయి కుమార్ కురుమ, యువత సలహాదారుడు గౌరిగే ఐలేష్ కురుమ, యువత అధ్యక్షులు ముత్యం గారి రాకేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి కరికె మహేష్ కురుమ, సభ్యులు ఎర్ర వెంకటేశ్ కురుమ, బర్ల బాలరాజ్ కురుమ, ఎర్ర రాజు కురుమ, ఎర్ర కృష్ణ కురుమ, అలె వెంకటేష్ కురుమ, మరాఠీ శీను కురుమ, మహిళా కమిటీ అధ్యక్షురాలు బట్కీరి మంజుల, సోమ్ బాలమణి, కెమిడీ ఇందిరా, ముత్యం గారి లత, ఏనుగు ధనలక్ష్మి మంగ, మంగమ్మ, గౌరిగే సుజాత, గౌరిగే శైలజ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

### సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ



**తూప్రాన్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో తూప్రాన్ మండల కేంద్రములోని గీత జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, ఇంచార్జి ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ధర్మయ్య, పోలీస్ సిబ్బంది రాజు, సలక్షన్, నరేందర్, సహదేవ్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి గౌతమ్ నగర్ డివిజన్ పరిధి రామంజనేయ నగర్ లో 22 లక్షల వ్యయంతో అర్ సిసి పైప్ లైన్ పనులకు ప్రారంభించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్నతో కలిసి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.

## ఎన్యుమరేషన్ సిబ్బందికి సహకరించండి

### నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి



**నాగారం, నవంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో) భాగంగా శనివారం మున్సిపల్,ఇతర శాఖ సిబ్బందితో మీ ఇంటికి సమాచార సేకరణ నిమిత్తం వస్తున్నారు సహకరించండి. నాగారం మున్సిపల్ పట్టణంలోని 19,913 గృహాలలో నివసించే ప్రజల సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సమాచార సేకరణ సందర్భంగా ఎన్యుమరేటర్లు 56 ప్రశ్నలతో కూడిన ఫారం నింపుతారు. కావున ఎన్యుమరేషన్ సిబ్బంది వచ్చే సమయానికి ఆధార్, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్ తదితర ఆధారాలను సిద్ధంగా ఉంచుకొని ఎన్యుమరేటర్లకు సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి కోరారు. ఈ సర్వే సెలవు దినాలలో కూడా కొనసాగుతుందని గమనించగలరని తెలియజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి - వెంకటలక్ష్మి, కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మడత వెంకట్ గౌడ్ ఈ కార్యక్రమంలో ఎక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి శనివారం బాగ్ లింగంపల్లిలో 100 మందికి అన్నదానం చేశారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వస్త్రదానం, అన్నదానం కార్యక్రమాలు చేస్తుంటామని,ఈ సారి దాత చంద్రశేఖర్ తండ్రి స్వర్గీయ గోపాల కృష్ణ జ్ఞాపకర్థం ఈ కార్య క్రమం నిర్వహించినట్లు సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్,రమణ,భారతి తదితరులు పాల్గొన్నారు.

*-బాగ్ లింగంపల్లి, నవంబర్ 9 (నిఘా న్యూస్):*

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




**ఉప్పల్ద, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నటరాజ నృత్యాలయ జ్యోతిరెడ్డి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. జతిస్వరం, అయిగిరినందిని, వినాయక కౌతం, రామ రామ రామ, తారంగం, గురు బ్రహ్మ, గురు విష్ణు, జనుత శబ్దం, రామాయణ శబ్దం, కృష్ణ శబ్దం, వినాయక కౌతం అంశాలను సహస్ర, గోపిక, శ్వేతా పార్వతి మహాలక్ష్మి, హాన్విత, నక్షత్ర, వైష్ణవి, సిరి హంసిని కీర్తి, మొదలైన వారు ప్రదర్శించారు.

## దేవాలయానికి హుండీ వితరణ



**దేవరకద్ర, నవంబర్ 9 (నిఘా న్యూస్):** అడ్డకల్ మండలంలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన అక్కల పద్మ వెంకట్రాములు గౌడ్ గ్రామ దేవాలయానికి సంపాదనలో ఎంతో కొంత సమాజానికి గ్రామానికి చెయ్యాలనే ఆలోచన వారికి రావడం చాలా గొప్ప విషయం, అలాంటి ఆలోచనలు చేతల్లో చూపిన వారు అందరికి ఆదర్శం అవుతారు.తమ సొంత ఊరు దేవాలయానికి తమ వంతుగా లాకర్ హుండీని తయారు చేయించి శనివారం దేవాలయంలో కార్తీక శనివారం సందర్భంగా శివుడికి రుద్రాభిషేకం ఆంజనేయస్వామి కి ఆకుల పూజ తర్వాత హుండీకి పూజా కార్యక్రమంలో పురోహితులు సురేష్, తారకేశ్వరు పూజలు చేసి గుడిలో పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మ వెంకట్రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగయాత్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి

### ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నేతలు



**ఉప్పల్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఉప్పల్ భగాయత్ లో ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగిందని భగాయత్ లో ఏర్పాటు చేయాలని కోరడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి ఉప్పల్ జోన్ కన్వీనర్ బుర్ర అఖిల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కోసం నిధులు మంజూరు చేయించండి

### ఉప్పల్ ఎమ్మెల్యేకు బాలకృష్ణ కాలనీ వాసుల విజ్ఞప్తి



**రామంతపూర్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** బాలకృష్ణ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కొరకై నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని శనివారం బాలకృష్ణ నగర్ సంక్షేమ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి నిధులు మంజూరు చేయిస్తానని రామంతపూర్ లోని బాలకృష్ణ నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని కాలనీ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులను కలిసి తగు చర్యలు చేపట్టాలని నిధులు మంజూరు చేయాలని కోరుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొలిచెల్మ స్వామి, వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి,ఇలిటం నరసింహారెడ్డి ఉపాధ్యక్షులు నీరడీ రమేష్, ఏ.విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

### కోడింగ్ ను ఉపయోగించాలని సిబ్బందికి సూచలు



**మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా దమ్మాయిగూడ, పోచారం మండలాలలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణ ప్రక్రియను శనివారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధకా గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబ యజమానులు వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను చూసి నివేదికలను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రొఫార్మాలు పూరించేందుకు కోడింగ్ ను ఉపయోగించాలని రాధికా గుప్తా ఎన్యుమరేటర్ లకు ఈ సందర్భంగా సూచనలు చేశారు.

## పాకెట్ పాలు నాణ్యమైనవి కావు

- మేలు జాతి పశు సంపదను పెంచాలి
- నాణ్యమైన పాలనే వాడాలి
- మండల పశు వైద్యులు డా.ముస్తాక్ ఆలీ



**కంగ్టి. నవంబర్ 9 (నిఘా న్యూస్):** రైతులు మేలుజాతి పశు సంపద పెంపు కోసం కృషి చేయాలని తద్వారా వారి కుటుంబానికే కాకుండా సమాజానికి మేలైన పాలను అందించే బాధ్యత మనపై ఉందని కంగ్టి మండల పశు వైద్యఅధికారి డా ముస్తాక్ అలి అన్నారు. శనివారం జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో బోర్గి గోపాల మిత్ర పరిధిలోని జీరిగి తండాలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అయన రైతులతో మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పాడి పశువులు తగ్గడం తో మనం రోజు వాడుతున్న పాకెట్ పాలు నాణ్యవంతం కావని అవి కల్తీ పాలు వాటి వల్ల ఆరోగ్యానికి హాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.ముస్తాక్ గోపాల మిత్ర సూపర్ వైజర్ ఏ.తుక్కా రెడ్డి వీ ఏ సూర్యకాంత్ గోపాల మిత్రలు షేక్ మోహినొద్దీన్ జాదవ్ మోహన్ రాజేందర్ అలీమ్ సుమంత్ పాడి రైతులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1,2 విజేతలకు.. డిసెంబర్ లోగా నియామక పత్రాలు


- డిసెంబర్ లోగా పెండింగ్ 13 వేల కోట్ల రుణమాఫీ
- కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ/షాదీ ముబారక్ చెక్కులను శనివారం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫి చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ లో నియామక పత్రాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 61,07,076 ల చెక్కులను పంపిణీ చేశారు.కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జ్వర లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

### శిశు వైద్య నిపుణులు డాక్టర్ దుర్గ లత



**రాజేంద్రనగర్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** చిన్నారులలో జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులతో చిన్నారుల వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ దుర్గ లతా హితవు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్వర లక్షణాలు తెలిపారు. జ్వరంతోపాటు దద్దుర్లు, వాంతులు, గొంతు నొప్పి, విరేచనాలు, కడుపునొప్పి, నీరసంగా ఉండడం, ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, ఆయసం, ఊపిరి అధికంగా తీసుకోవడం, చెవి నొప్పి, ఫిట్స్, మూత్రంలో మంట తదితర లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సలహాల మేరకు వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందడం చిన్నారుల ఆరోగ్యానికి శ్రేయస్కరమని స్పష్టం చేశారు. జ్వరానికి కారణాలు తెలిపారు. బ్యాక్టీరియా, వైరల్ ఫంగల్, పార సైటిక్, ఇన్ఫెక్షన్, (డిహైడ్రేషన్) శరీరంలో నీటి శాతం తగ్గడం, తదితర కారణాలను పేర్కొన్నారు. థర్మామీటర్ వైద్య పరికరం సహాయంతో జ్వర శాతాన్ని, ఉష్ణోగ్రత శాతాన్ని (టెంపరేచర్) తెలుసుకోవచ్చునని వివరించారు. నుదుటిపై భాగంలో నోటిలో కణతి భాగంలో థర్మామీటర్ ను ఉంచి జ్వర, ఉష్ణోగ్రత శాతాన్ని తెలుసుకోవచ్చని వెల్లడించారు. శరీర ఉష్ణోగ్రత 37.8 సెంటీగ్రేడ్ కంటే అధికంగా వంద డిగ్రీ పారాహిట్ లో ఉంటే జ్వరం ఉన్నట్లు నిర్ధారించుకోవాలన్నారు. మూడు నెలల నుండి, మూడు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులు ఆహారం తీసుకుంటూ, ఆడుకుంటూ ఉంటే 24 గంటలు వేచి చూసి డాక్టర్లను సంప్రదించాలన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులలో జ్వరం లక్షణాలు కనిపించిన 48 గంటల వరకు వేచి చూడానానికి అవకాశం ఉందన్నారు. అప్పటికి జ్వర లక్షణాలు తగ్గకపోతే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమమైన మార్గం అని తెలిపారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వలన చిన్నారులలో జ్వర లక్షణాలు అధికంగా కనిపిస్తున్నాయి. కావున చిన్నారుల ఆరోగ్యం విషయంలో చిన్నారుల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ముస్తాబాద్ లో ఘనంగా సదర్ సయ్యాట



### డోలు కళాకారుల విన్యాసాలు, డీజే చప్పుళ్లతో సదర్ సంబరాలు

**ముస్తాబాద్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో యాదవ యువజన సంఘం, శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సయ్యాట వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్లో ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతులకు మహిళలు మంగళహారతులతో కార్యక్రమానికి ఘన స్వాగతం పలికారు.యాదవ నాయకులు డోలు కళాకారుల విన్యాసాలతో,డీజే చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద "సదర్"కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ముస్తాబు చేసిన దున్నపోతులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మొదటిసారిగా ఈ వేడుకలను ముస్తాబాద్ లో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.శుక్రవారం అర్ధరాత్రి వరకు అంగరంగ వైభవంగా యువకుల ఉత్సాహం మధ్య ఈ వేడుకలు కొనసాగాయి.ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు తెలంగాణలో సదర్ కార్యక్రమం విశేషాలు వివరించారు. సాంప్రదాయబద్ధంగా వస్తున్న సదర్ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తామనే ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో మండలాలు, జిల్లాల వ్యాప్తంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని యాదవ సంఘం నాయకులు ప్రభుత్వానికి కోరారు.ఈ సదర్ సయ్యాట కార్యక్రమంలో మండల యాదవ నాయకులు పాల్గొన్నారు.

### సౌకర్యాలు లేవని..

## రోగులను వేరే ఆసుపత్రులకు పంపించవద్దు

- త్వరలో 1.5 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్
- పటాన్చెరు శాస నసభ్యుల్గు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరెందిన పటాన్చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక రించడంతోపాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవో, వైద్యులు, సలహా సంఘం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయస్థాయిలో ఏడవ స్థానం లభించడం పట్ల ఆసుపత్రి వైద్యులను సిబ్బందిని అభినందించారు. త్వరలోనే అవార్డు రావడంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరిని సన్మానించబోతున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, అన్ని రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, కమిటీ సభ్యులు గాయత్రి పాండు, కంకర సీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణనకు సహకరించండి

### కార్పొరేటర్ గజ్జెల రాంచందర్



**బాలాపూర్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు అందరూ సహకరించాలని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ వార్డ్ కార్పొరేటర్ గజ్జెల రాం చందర్ కోరారు. శనివారం ఆయన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల గణనకు సంబందించిన సర్వే లో నగర పాలక సంస్థ మీర్పేట్ శానిటరీ ఇన్స్పెక్టర్ టి రమేష్ మునిసిపల్ సిబ్బందితో పాల్గొని అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ తిరిగారు.

## ఆర్డీవో కార్యాలయం కోసం స్థల పరిశీలన



**శ్రీకాకుళం/పలాస, నవంబరు 9 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా పలాసలో ఆర్డీవో కార్యాలయం నూతన భవన నిర్మాణం కోసం ఆర్డీవో జి.వెంకటేశ్వరరావు స్థల పరిశీలన చేశారు.పలాస డివిజన్ కేంద్రంగా ఏర్పడిన తరువాత తాత్కాలిక భవనంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కార్యకలాపాలు కొనసాగిస్తుండగా,ప్రత్యేక భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో స్థల సేకరణ చేస్తున్న క్రమంలో పలాస ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో ఉన్న స్థలాన్ని ఆర్డీవో జి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కళ్యాణ చక్రవర్తితో కలసి స్థల పరిశీలనలో పాల్గొన్నారు.అందరికీ అందుబాటులో ఉండేందుకుగాను ఎంపిడిఓ కార్యాలయం వద్ద నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు సమాయాత్తం అవుతున్నట్లు అధికారులు చెపుతున్నారు.

## పోతుగల్ లో సమగ్ర ఇంటింటి సర్వే



ముస్తాబాద్, నవంబర్ 9 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి రాజకీయ, సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వేను రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఎండి అఫర్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభించారు. ఆశా వర్కర్లు ఉద్యోగులు ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ వివరాలు రాసుకోవడం జరిగింది. సర్వే చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎల్లారెడ్డి, ఎన్యుమరెటర్స్ మాధవి, లావణ్య, కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, నాయకులు పెద్దిగారి శ్రీనివాస్, చంద్రమౌళి,నర్సయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కుల గణనపై అధికారులకు ఖచ్చితమైన సమగ్ర వివరాలు ఇవ్వాలని మీ సమాచారం గోప్యతగా ఉంటుందని స్థానికులకు తెలియజేయడం జరిగిందని ధర్మేందర్ తెలిపారు.

## పేదలకు ఉచిత న్యాయం అందించడమే లక్ష్యం

- విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం
- జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు




**శ్రీకాకుళం, నవంబర్ 9 (నిఘా న్యూస్):** విద్యార్థినీ, విద్యార్థులకు చట్టలపై అవగాహనా అవసరమని జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడు చిలకపాలెం శివాని ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలను, కార్యక్రమాలను వివరించారు. ఉచిత న్యాయం, సమన్యాయం త్వరితగతిన పేదలకు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట, పలాస జూనియర్ సివిల్ జడ్జు ఎ రాము, యు.మాధురి జి.ఇందిరప్రసాద్, ప్యానెల్ అడ్వకేట్, శివాని కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీనివాస రావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



నాగారం మున్సిపల్ పరిధిలో భోజన ప్రియులకు శాఖాహార రుచులతో గోవిందా రెస్టారెంట్ ను మాల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నం రాజు సురేష్, సత్యం సాగర్ నాయకులు, హరికృష్ణ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

*-నాగారం, నవంబర్ 9 (నిఘా న్యూస్):*

## 20 రోజులుగా మంచినీటి లీకేజీ

### పట్టించుకోని పీర్జాదిగూడ మున్సిపాలిటీ



**మేడిపల్లి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ లోని సాయి నగర్ కాలనీ ప్రధాన రహదారిలో గత 20 రోజులుగా మంచినీటి పైప్ లీకేజీ అవడంతో వాహనదారులు, పాదాచారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. శనివారం స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి వాటర్ వర్క్స్ మేనేజర్ తిరుపతి తో కలిసి లీకేజీ పైపును పరిశీలించారు. వెంటనే లీకేజీ పనులను ప్రారంభించి త్వరగా పూర్తిచేయాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ విజయపాల్ రెడ్డి, సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు రవిందర్ చారి, వాటర్ లైన్ మెన్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రొద్దుటూరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న లత అనే మహిళకు రక్తం తక్కువగా ఉండటంతో ఏ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు అహమద్ హుస్సేన్ చేత ఏ పాజిటివ్ రక్తదానం చేయించారు. అహమద్ హుస్సేన్ ఇప్పటికీ 11 సార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ పాల్గొన్నారు.

## సాంప్రదాయ నృత్యాలతో ముగిసిన ఆరాధనోత్సవం



**ప్రొద్దుటూరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** స్థానిక గీతాశ్రమం వీధిలో వున్న ఎరుకలయ్య ఆశ్రమం నందు జరుగుతున్న నామా ఏకరసానందగిరి స్వామి, కమాలక్షుమ్మ ఆరాధనా ఉత్సవాలలో భాగంగా చివరి రోజు శనివారం ఎరుకలయ్య స్వామి, కమాలక్షుమ్మ మూలవిరాట్టులకు నిత్య పూజలు, గీతా పారాయణం, అర్చన, కుంకుమార్చన, ప్రసాద వినియోగం, సాయంత్రం ప్రొద్దుటూరు ఖాజామోహిద్దీన్ నటరాజ కళాక్షేత్రం విద్యార్థులచే సాంప్రదాయ నృత్యాలు, భక్తి పాటల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ రామచంద్రాచార్యులు, సిబ్బంది విజయ్, జనార్ధన్ రెడ్డి, శారదా జూనియర్ కాలేజి కరస్పాండెంట్ సురేష్ బాబు రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 100 రూపాయలతో భవిష్యత్తుకు టిడిపి భరోసా



**ప్రొద్దుటూరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** 100 రూపాయలతో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరు టిడిపి సభ్యత్వం పొందితే భవిష్యత్తుకు భరోసా వుంటుందని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సోములవారిపల్లె పంచాయితీ ఈశ్వరరెడ్డి నగర్ లో ఆయన తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశంపార్టీ సభ్యత్వం వల్ల ఉండే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కార్యకర్తల సంక్షేమం కోసమే తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 100 రూపాయలతో టిడిపి సభ్యత్వ నమోదు చేసుకుంటే ఐదు లక్షల భీమా, కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబానికి ఆసరా వుంటారని వివరించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేసిన ఎస్సై



**పెబ్బేరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** సెల్ ఫోన్ పోగొట్టుకుంటే ఇక నుంచి బాధపడాల్సిన అవసరం లేదని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. రంగాపురం గ్రామానికి చెందిన గొల్ల మన్యం అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి రికవరీ చేసి అప్పగించారు. గతంలో పిర్యాదు ఇవ్వగా అట్టి ఫోన్ ను పెబ్బేరు ఎస్ఐ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి, రికవరీ చేసి అట్టి ఫొన్ ను బాధితుడికి అందజేశారు. బాధితుడు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల పోలీస్ శాఖ నూతనంగా ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వారు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను గుర్తించడం జరిగిందని తెలిపారు. గుర్తించిన ఫోన్స్ ను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని ఎస్ఐ వెల్లడించారు.

# సుస్థిర సేద్యానికి యంత్రమే మంత్రం

### కిసాన్ మేళాను ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, నవంబరు 9 (నిఘా న్యూస్):** వ్యవసాయం లాభసాటిగా మారాలంటే రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఆరుగాలం కష్టపడ్డ రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. ఉత్తర కోస్తాకు అనువైన లాభసాటి వ్యవసాయ విధానాలు అనే అంశంపై ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా స్థానం రాగోలు, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న కిసాన్ మేళాను రాగోలు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో శనివారం ఆయన ప్రారంభించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు అధ్యక్షతన జరిగిన ఈ కిసాన్ మేళాలో ముఖ్య అతిథిగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మార్టేరు ను తలదన్నేలా రాగోలు పరిశోధన స్థానాన్ని అభివృద్ధి చేస్తామని, శ్రీకాకుళం సన్నాల బియ్యంకు ప్రపంచ ఖ్యాతి వచ్చేలా కృషి చేస్తామన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా ప్రతి వారంలో రెండు రోజులు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. తన శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరుతానన్నారు. జిల్లాలో వలసలు నిరోధించాలని చెప్పారు. సబ్సిడీపై యంత్రాలను, డ్రోన్లను అందిస్తామని, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రతి సంవత్సరం భూమికి భూసార పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు డ్రోన్ల సాంకేతికతను అందుబాటులో ఉంచామని, రైతులు గ్రూపులుగా ఏర్పడి వాటి సేవలు తక్కువ ధరకు పొందవచ్చని చెప్పారు. నరసన్నపేట, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్ లు మాట్లాడుతూ లాభదాయక వ్యవసాయ విధానాలపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా అదృష్టం కొద్దీ వ్యవసాయ శాఖ మంత్రిగా అచ్చెన్నాయుడు ఉన్నారని, రైతుల ప్రయోజనాల కోసం ఆయన ఎంత దూరమైనా వెళ్లగలరని చెప్పారు. నైపుణ్యాభివృద్ధికి సాంకేతికతను జోడించి యువతను ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా ప్రోత్సహించాలని కోరారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్.ఆర్.శారద జయలక్ష్మి దేవి, పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.వి.సత్యనారాయణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ, వ్యవసాయ విశ్వ విద్యాలయం డీన్ డా.సి.హెచ్.శ్రీనివాస రావు, డైరెక్టర్ సీడ్స్ డా.వై.సతీష్, శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ అధికారి కె.త్రినాధ స్వామి, డాక్టర్ దానేటి శ్రీధర్, ఉత్తరకోస్తా మండల వ్యవసాయ శాఖాధిపతులు, పెద్ద సంఖ్యలో జిల్లా నుండి రైతులు, ఎఫ్పిఓ, ఎన్జీవో, వ్యవసాయ కళాశాల, వ్యవసాయ ఇంజినీరింగ్ డిప్లమో విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబర్ పేట సర్కిల్ లో కుల గణన ప్రారంభం

- సర్వేలో భాగంగా ఇంటింటికి స్టిక్కరింగ్ పూర్తి చేసిన ఎన్యూమరేటర్లు



**అంబర్ పేట, నవంబర్ 9 (నిఘా న్యూస్):** జీహెచ్ఎంసీ అంబర్ పేట సర్కిల్ -16 పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఈ సర్కిల్ పరిధిలో మొత్తం 6 డివిజన్లలో మొత్తం 90వేల వరకు ఇండ్లు, 2.80లక్షల ఓటర్లు ఉన్నారు. ఈ సర్వే కోసం 720 మంది ఎన్యూమరేటర్లను నియమించారు. ఒక్కో ఎన్యూమరేటర్ కు 150 ఇండ్లనుకేటాయించారు. అంబర్ పేట నియోజకవర్గంలోని నల్లకుంట, గోల్నాక, కాచిగూడ,అంబర్ పేట,బాగ్ అంబర్ పేట్ డివిజన్లు, ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్ నగర్ డివిజన్ల పరిధిలో ఈ ఇంటింటి కుటుంబ సర్వేను చేపడుతున్నారు. ఇందులో భాగంగా మొదటగా మూడు రోజులపాటు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సర్వేపై వారికి వివరించి ఇంటి గోడలకు స్టిక్కరింగ్ చేశారు. ఆదివారం నుండి ఎన్యూమరేటర్లు ప్రజలను కలిసి ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర వివరాలను సేకరించనున్నారు. సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతీ దివాకర్, డీపీఓ రజిత లా పర్యవేక్షణలో ఈసర్వే 21వ తేదీ వరకు కొనసాగనుంది. సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్లు ప్రతి కుటుంబానికి సంబంధించి పూర్తి వివరాలను సేకరించనున్నారు. ఇందుకు నిర్దేశిత సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులం తదితర 56 అంశాలతో కూడిన దరఖాస్తు ఫారాన్ని పూరించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా సర్వే కోసం ఇంటింటికి వస్తున్న ఎన్యూమరేటర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మీకు మా వివరాలను ఎందుకు ఇవ్వాలంటూ కొంతమంది ఎన్యూమరేటర్లకు ఎదురు ప్రశ్నిస్తున్నారు. మరి కొంతమంది తమ పేర్లు, వయసు, విద్యకు సంబంధించిన వివరాలను చెబుతున్న ఆస్తులు, భూముల వివరాలను చెప్పడానికి నిరాకరిస్తున్నారు. అదేవిధంగా మా పూర్తి వివరాలను మీకు ఇస్తే తమకు వస్తున్న ప్రభుత్వ పథకాలు రద్దు అయ్యే అవకాశం ఉందని మరి కొంతమంది ఆందోళన వ్యక్తం చేశారు.

## సాహిత్యను రచయిత్రిగా నిలబెట్టిన.. గముట్ ఆఫ్ చార్టర్డ్స్ పుస్తకం



**ప్రొద్దుటూరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరుకు చెందిన 19 ఏళ్ల మోరే వెంకట సాహిత్య తన తొలి పుస్తకం గముట్ ఆఫ్ చార్టర్డ్స్ తో పాఠకుల మనసులు గెలుచుకుంది. ఆమె పేరు 'సాహిత్య' కి అనుగుణంగా ఈ పుస్తకం రచనా యాత్ర, పట్టుదల, ప్రేరణ, నిరంతర అధ్యయనానికి పునాదిగా నిలిచింది. సిఏ ఇంటర్మీడియట్ అభ్యర్థిగా, సిఎంఏ ఫైనలిస్ట్ యుఎస్ సిఎంఏ ఆశావహురాలిగా సాహిత్య సాధించిన విజయాలు కేవలం విద్యారంగానికే పరిమితం కావు. సమాజానికి సహాయం చేయాలనే ధ్యేయంతో ఆమె 'మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్' అనే ఎన్‌జీఓ చైర్మన్‌గా సేవ చేస్తోంది, అలాగే 'వాయిస్ ఆఫ్ ప్రొఫెషనల్స్' అనే సంస్థ మేనేజర్‌గా ప్రొఫెషనల్ వాయిసెస్‌ను బలపరుస్తోంది. విజయవాడ, గజియాబాద్, జలంధర్, కోజికోడ్, విశాఖపట్నం, కర్నూలు బ్రాంచ్‌లు సహా వివిధ ఐసిఏఐ బ్రాంచ్ న్యూస్‌లెటర్‌లలో ఆమె రచనలు ప్రచురితమయ్యాయి. ఒక సంప్రదాయ మహారాష్ట్రీయ కుటుంబంలో జన్మించిన సాహిత్య ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యనభ్యసిస్తూ తన తెలుగు వారసత్వాన్ని గర్వంగా స్వీకరించింది. నా పుస్తకం ఒక ముగింపు మాత్రమే కాదు,అది ఒక కొత్త అధ్యాయానికి ఆరంభం. దానిని రాయడం నాకు ఎంత ఆనందం కలిగించిందో, పాఠకులు కూడా చదవడం వల్ల అంత ఆనందం పొందాలని ఆశిస్తున్నాను అని ఆశాభావం వ్యక్తపరిచారు.

## కాంగ్రెస్ మీడియా కో - ఆర్డినేటర్ గా కప్పాటి



**పహాడీషరీఫ్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** టీపీసీసీ మీడియా మహేశ్వరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గా కప్పాటి పాండురంగారెడ్డి నియామక మయ్యారు. ఉద్యమ నాయకుడు, రాజకీయానుభవం కలిగి సమర్థవంతంగా పని చేయగలిగిన సీనియర్ రాజకీయ నాయకుడు కప్పాటి పాండురంగా రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చినగారి లక్ష్మారెడ్డి నియమించారు. కెఎల్ఆర్ తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం అనంతరం పాండురంగా రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా ఇంచార్జీగా సమర్ధవంతంగా పని చేయగల సామర్థ్యం ఉన్న నాయకుడు పాండురంగా రెడ్డి అని అన్నారు. ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రభుత్వ పథకాల పట్ల, ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజలకు ఉండే అపోహలను నివృత్తి చేస్తూ చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా మిడియా కోఆర్డినేటర్ ప్రముఖ పాత్ర పోషించాలని కెఎల్ఆర్ పాండురంగా రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ఉపాధ్యక్షుడు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసిలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, మర్యాద మురళీధర్ రెడ్డి, సభావత్ క్రిష్ణా నాయక్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటి సభ్యులు మదుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి, ఎగ్గిడి క్రిష్ణవకురుమ, కౌన్సిలర్ యాదన్న రాజునాయక్,మదన్ పాల్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి,బాబురావు, పాండుగౌడ్, సభావట్ గణేష్ నాయక్, మహేందర్ కురుమ కౌన్సిలర్ జంగయ్య, మహిళా నాయకురాల్లు పద్మక్క, సమతక్క, అమృత నాయుడు, జగదీశ్వర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఎన్నిక



**వలిగొండ, నవంబరు 9 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శనివారం ప్రకటించారు. అధ్యక్షునిగా మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పుసునూరి లింగస్వామి, ఎడవల్లి కిరణ్, ఓరుగంటి స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎక్కల దేవి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దండ మల్లికార్జున్, సంయుక్త కార్యదర్శిగా ఎదురుగట్ల రాములు, కోశాధికారిగా కొండూరు సత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రబాబు నాయక్ భువనగిరి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్లమ్మ, జిల్లాసాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు బత్తిని రవీందర్ గౌడ్, రామన్నపేట ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు నోముల శంకర్,వలిగొండ ఉద్యమకారుల ఫోరం మండల మహిళ అధ్యక్షురాలు ఐటి పాముల పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి లో పర్యటించిన కిషన్ రెడ్డి



**పోచంపల్లి, నవంబరు 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం విలేజ్ లో రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రైతుల ధాన్యం ని రైతులని తెలుసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బంది జరిగిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి రైతులకు భరోసాగా రైతుల సమస్యలను తెలుసు కొని ధాన్యాన్ని సేకరణ రైతులకు ఎలాంటి కష్టం లేకుండా రైతుల దగ్గర ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి డబ్బులు అందించాలని పోచంపల్లిలో రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీ ఎన్ రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, పాశం భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో పిఎంసి మేయర్ అమర్ సింగ్ 12వ డివిజన్ లో సర్వే చేస్తున్న ఇంటికి స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా లేదా అని అధికారులతో కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

*-మేడిపల్లి, నవంబర్ 9 (నిఘా న్యూస్):*

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రొద్దుటూరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** టిడిపి బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాదాపు 1000 మందికి భోజనాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ప్రొద్దుటూరు పట్టణానికి ఎంతో మంది వివిధ రకాల పనుల నిమిత్తం వస్తుంటారని, పట్టణంలో ఎంతో మంది అభాగ్యులు వుంటారని వారందరి కోసం తాను ప్రతి శనివారం మైదుకూరు రోడ్డు లేదా కొర్రపాడు రోడ్డు లో, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ బైపాస్ వద్ద అన్నదానం చేస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమం తాను తన శక్తికొలది భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, సోమాపురం చక్రవర్తి, టైలర్ దస్తగిరి, ఏసునాథరెడ్డి, డ్రైవర్ భాష పాల్గొన్నారు.

## బొల్లవరంలో రతనాల స్వామికి కుంకుమార్చన



**ప్రొద్దుటూరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. స్థానిక బొల్లవరం లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, పాత మార్కెట్ లోని లలితా దేవి, రతనాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివార్లకువిశేషపూజలునిర్వహించారు. ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం రతనాల వెంకటేశ్వర స్వామి కి మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కుటుంబ సర్వేలో ప్రజలు భాగస్వా ములు కావాలి

### కాంగ్రెస్ ఓబిసి వైస్ చైర్మన్ కట్టెల సుభాష్



**అంబర్ పేట్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ. కుల సమగ్ర సర్వేలో భాగంగా ఇంటింటికి వచ్చే సిబ్బందికి ప్రతి ఒక్కరూఅన్ని వివరాలను ఇచ్చి సహకరించాలన్నారు. కులగణనతో దేశానికి మన తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా కుల గణన జరిగితే అట్టడుగు వర్గాలకు, అభివృద్ధికి దూరంగా ఉన్న కులాలకు న్యాయం జరుగుతుందని,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన జరగాలని ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నారని కట్టెల సుభాష్ తెలిపారు. ఎక్స్ రేలాగా కులగణన జరిగినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

# కేంద్ర నిధులను మాయం చేసిన వైసిపి ప్రభుత్వం

- ఆరు నెలలలో సమస్యల పరిష్కారంకి ప్రణాళికలు
- లిఅధికారులకు దిశా నిర్దేశం

**చంద్రగిరి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు మూలం గత వైసిపి ప్రభుత్వం చేతగాని తనమేనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారథి అన్నారు. చంద్రగిరి మండలం, తొండవాడ హౌసింగ్ కాలనీ లబ్దిదారులతో సమస్యలను సమీక్షించటానికి మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళీ మోహన్ శనివారం సమావేశమయ్యారు. కాలనీకి వచ్చిన మంత్రి, ఎమ్మెల్యేలకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, కాలువలు, వీధి లైట్లు, సిమెంట్ రోడ్లు,రేషన్ షాపు సమస్యలను కాలనీవాసులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత వైసిపి పాలకులు రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేసి,అభివృద్ధికి ఆమడ దూరంగా నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 10.5 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి, ఆ భారాన్ని టిడిపి ప్రభుత్వం పై పెట్టేశారని మండిపడ్డారు. అప్పు చేయడం తప్పు కాదని, తీసుకొచ్చిన అప్పును దేనికి, ఎక్కడ, ఎందుకు ఖర్చు పెట్టారో అర్థం కాని పరిస్థితి నెలకొందని వివరించారు. గతంలో గృహనిర్మాణ శాఖకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 19వేల కోట్ల రూపాయలు వచ్చాయని, అందులో 4.5 వేల కోట్లకు రూపాయలు వైసీపీ ప్రభుత్వం ఏమి చేసిందో తెలియటం లేదన్నారు. దూరదృష్టి, ప్రణాళికలు లేకుండా ఇస్టా రీతిన ఖర్చు చేయడం వలననే నేడు ప్రజలు సంక్షోభంలో పడ్డారని చెప్పారు. బాధ్యతారాహితమైన పరిపాలన మూలంగా రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లు రూపొందించడానికి కార్యక్రమం చేపట్టారని గుర్తు చేశారు. డిప్యూటీ సిఎం పవన్ 3 వేల కోట్లుతో 30 నుంచి 40 లక్షలతో ప్రతి పల్లెలో సిమెంట్ రోడ్లు వేయిస్తున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వం పంచాయతీల నుంచి కూడా నిధులను వాడేసుకుని, పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటి మంత్రి లోకేష్ ల సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలు సృష్టించి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సిఎం కష్టపడుతున్నారని వివరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఎన్ని కష్టాలు ఎదురైనా చంద్రబాబును వదిలిపెట్టలేదని, ఇలాంటి ఎమ్మెల్యే దొరకటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచటానికి కొంత సమయం పడుతున్నదని చెప్పారు. కాలనీలో అన్ని



మౌలిక వసతులు కల్పించి 6 నెలల్లో నేనే వచ్చి అభివృద్ధి పనులు ప్రారంభిస్తానని మంత్రి సభాముఖంగా ప్రకటించారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని చూస్తే తనకు ఈర్షతోపాటు గర్వం కూడా కలుగుతున్నదన్నారు. చంద్రగిరి అభివృద్ధి కోసం నాని ముఖ్యమంత్రి నుంచి ఉప ముఖ్యమంత్రి నుంచి నిధులు మంజూరు చేయించుకుంటున్నారని వివరించారు. ఎమ్మెల్యే నానీకి నియోజకవర్గ అభివృద్ధిపై ఉన్న కమిట్మెంట్ తనకెంతో నచ్చిందన్నారు. తాను పాత్రికేయుడుగా ఉన్న సమయంలో నుంచి నాని



పార్టీ పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల చూపే విధేయత తనకెంతో గర్వంగా ఉందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఆవాస ప్రాంతాలకు దూరంగా కాలనీలను ఏర్పాటు చేయటం దురదృష్టకరమని, అయితే దానిని లబ్ధిదారుల అదృష్టంగా మార్చటానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.

## క్రీడారంగానికి కాంగ్రెస్ పెద్దపీట

### క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి




**కరీంనగర్, నవంబర్ 8 (నిఘా న్యూస్):** క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్ద పీట వేసిందని మానకొండూర్ ఎమ్మెల్యే, డిసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సీనియర్ షటిల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు కాల్వ రవి ఆధ్వర్యంలో అండర్ 14 విభాగంలో శిక్షణ పొందిన మేఘన, హర్షిత రెడ్డి, తనీష్ రెడ్డి, మురళీ, అమిత్ నివాస్, అండర్ 17 విభాగంలో శిక్షణ పొందిన క్రీడాకారులు సంజన, లలితాంబిక, రవి కార్తీక్, ప్రసన్న, హాసిని, హర్షిత్ లు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం క్రీడాకారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి ఇటీవల బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సరైన శిక్షణ ఇచ్చేందుకు ప్రోత్సహించిన జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ షటిల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కాల్వ రవిని అభినందించారు.

## దాన గుణం ఉత్తమమైనది



**తిరుపతి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** నిరుపేదలకు దానం చేస్తే మంచి మనసుతో చల్లగుండాలని దీవిస్తారు అంటే దానం చేస్తే వాళు పుణ్యాన్ని ఇస్తారని అభయ హస్త గోవింద సేవ మండలి అధ్యక్షులు చంద్రమౌళి అన్నారు. స్థానిక మున్సిపల్ పార్క్ పక్కన శ్రీవారి భక్తులు జగన్నాథం ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరిగే పేదలకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం యధావిధిగా వారికి వాటర్ బాటిల్లో టిఫిన్ ప్యాకెట్లు బిస్కెట్లు, కొంతమంది డబ్బులు దానం చేశారు, ఈ సందర్భంగా అందరూ కలిసి శ్రీవారి నామాలను స్మరిస్తూ వారితో ఏ జన్మలో చేసుకున్న పాపం అనుభవిస్తున్నారు. కానీ మీరే గొప్పవారు ఎందుకంటే నేను చేసే దానాన్ని తీసుకొని దీవిస్తారు. మేము చేసే దానంతో పాటు మా పాపాలను తీసుకుని మాకు పుణ్యాన్ని ఇస్తున్నారు. కాబట్టి మీరే గొప్ప వారిని వివరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం కుటుంబ సభ్యులు హేమా వతి, రోహిత్ బాబు, మిత్ర బృందం ఆర్టిస్ట్ చంద్ర బాబు, పాకాల కృష్ణమూర్తి, శివాజీ, నిఖిల్ తేజ, అనురాధ, తులసమ్మ, పద్మావతి షణ్ముఖ ప్రియ పాల్గొని అన్న ప్రసాదాలను పంచారు.

## కరాటే పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థిని



**రామడుగు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని శ్రీ వైష్ణవి గత నెలలో గోదావరిఖనిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీలో అండర్ 17 విభాగంలో ప్రతిభ కనబరిచి పెద్దపెల్లి జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థినిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యార్లగడ్డకు స్వాగతం పలికిన సాగునీటి సంఘాల సారధులు



**గన్నవరం, నవంబర్ 9 (నిఘా న్యూస్):** అమెరికా పర్యటన ముగించుకుని స్వస్థలం గన్నవరానికి శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి విజయవాడ (గన్నవరం) ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కు విచ్చేసిన గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ యనమద్ది పుల్లయ్యచౌదరి, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ తదితరులు పూలమొక్కను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణా రావు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో ఎన్.డి.ఏ ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో గన్నవరం నియోజకవర్గంలో ప్రత్యేకంగా సూపర్-6 పథకాలలో భాగంగా మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్కు పునరుద్ధరణ, బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయరుగా మార్చి గోదావరి జలాలను తీసుకురావటం, పోలవరం కుడికాలువ 133 కి.మీ వద్ద బందారుగూడెం నుంచి ఏలూరు కాలువకు అనుసంధానం చేసి 60 వేల ఎకరాలకు గోదావరి జలాలు తీసుకురావటం, రామవరప్పాడు దగ్గర కాలువలపై వంతెనలు, నియోజకవర్గంలో 15 వేల మందికి ఇళ్ళ స్థలాలు తదితర పథకాలను ప్రకటించి ఇప్పటికే మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేల్యాండ్ కంపెనీని తీసుకు రావటానికి విశేషంగా కృషిచేసి తిరిగి ప్రారంభించటానికి సిద్ధం చేశారని గన్నవరంలో ఐ.టి సంస్థల నిర్మాణం యార్లగడ్డ నాయకత్వంలో జరగటం ఖాయమని అన్నారు. మిగిలిన సూపర్-6 పథకాలను కూడా ఒక ప్రణాళిక ప్రకారం అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా డల్లాస్ పర్యటనలో కూడా వివిధ పట్టణాలలో ఐ.టి సంస్థల అధిపతులతో మాట్లాడి గన్నవరానికి ఐటి సంస్థలను తీసుకు రావటానికి విశేషంగా కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ లు గుండపనేని శ్రీనివాసరావు, బొర్రా అశోక్ కుమార్, కృష్ణాజిల్లా తెలుగురైతు సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుద్దలవాండ్లపల్లెలో అయ్యప్ప పూజలు



**రాయచోటి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రాయచోటి సుద్దలవాండ్లపల్లె రహదారి మార్గం అయ్యప్ప గుడిలో పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి అయ్యప్పదీక్ష ఆరోగ్య రక్ష అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణం సుద్దలవాండ్లపల్లె రహదారి మార్గం అయ్యప్ప గుడిలో జరిగిన ప్రత్యేక పూజలలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎస్ ఎం బి టైల్స్ ఓనర్ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధారణ స్వాములకు జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ నియమాల తోరణమన్నారు. చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థమన్నారు. ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ధార్మిక భావాలు అలవడుతున్నాయన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించచిన లోకేశ్వర్ రెడ్డి ని శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సొసైటీ అధ్యక్షుడు బసిరెడ్డి స్వామి, ట్రెజరర్ మల్లన్న స్వామి, మండల బిసి నాయకులు పల్లపు రమేష్,జానం రవీంద్ర యాదవ్, బిసి సెల్ విజయ భాస్కర్, సుగవాసి శ్యామ్, కొత్తిమీర ప్రసాద్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి



**ఖమ్మం, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారథినగర్ లో ఎన్యుమరేటర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. సర్వేను సకాలంలో ప్రారంభించాలని, ప్రతి కుటుంబం వద్ద సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని, ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే



**పెబ్బేరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** మహారాష్ట్రలోని ది గ్రేస్ నియోజక వర్గంలో స్థానిక సంజయ్ దేశ్ముక్, పవన్ జైస్వాలతో పాటు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందని మాణిక్ రావు ఠాక్రే విజయాన్ని ఎవరు ఆపలేరనీ ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి దీగ్రస్ నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

## శ్రీ మత్స్యగిరి బ్రహ్మోత్సవాలకు ఎంపికి ఆహ్వానం



**వలిగొండ, నవంబరు 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం జై శ్రీమన్నారాయణ శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు స్థానిక భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి సన్మానించి బ్రహ్మోత్సవ ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు గ్రామపెద్దలు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం లో కార్తీక శోభ



**వేములవాడ, నవంబర్ 9 (నిఘా న్యూస్):** వేములవాడ రాజన్న సన్నిధిలో శనివారం భక్తుల సందడి నెలకోన్నది భక్తులు స్వామి వారి దర్శనం చేసుకొని కోడె మొక్కులు చెల్లించి కార్తీక దీపాలు వెలిగించి భక్తులు అధిక సంఖ్యలో కార్తిక దీపోత్సవం లొ పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆత్మీయ సమ్మేళనం



**వలిగొండ, నవంబరు 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమాండ్ల యాదగిరి రైల్వే ఉద్యోగి నారామల్ల నరసింహ శనివారం ఇబ్రహీంపట్నంలో మాల మహానాడు ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలవడం జరిగింది.

## కుటుంబ సర్వే ని తనిఖీ చేసిన అనిత



**వలిగొండ, నవంబర్ 9 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామపంచాయతీ పరిధిలో శనివారం రోజు కులగణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలను పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్ తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇంటింటి సమగ్ర సర్వేలు ప్రతి కుటుంబం తమ తమ వివరాలను వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లకు తమ తమ వివరాలను వారికి తెలిపి నమోదు కులగణన ఇంటింటి సమగ్ర సర్వే పట్టికలో నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో వలిగొండ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వలిగొండ ఎంపీడీవో జితేందర్ రెడ్డి, టి ఓ టి. శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఐటీయూ సహాయార్థం విరాళాలు సేకరణ

### ఉపాధ్యక్షులు అర్జున్



**అశ్వారావుపేట, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ఈ నెల 11,12 తేదీలలో సోమవారం, మంగళవారం రెండు రోజులు పాటు నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా స్థాయి తరగతులు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం అశ్వారావుపేటలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ మాట్లాడుతూ అసంఘటిత రంగాల శ్రామికుల పట్ల నిబద్ధతతో పనిచేసే సంఘం సీఐటీయూ మాత్రమేనని, పాలకుల మోసపూరిత విధానాలు అర్థం అయినపుడే నిబద్ధతతో పోరాడగలమని అందుకు ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో సుమారు 300 మంది పాల్గొంటారు అని,పలు రంగాల్లో నిపుణులైన మేధావులతో వివిధ అంశాలపై తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ విరాళాలు సేకరణ లో వెంకట నర్సమ్మ,ముల్లగిరి గంగరాజు,నిమ్మల మధు,కొప్పుల శ్రీను,గద్దం వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో కార్తీక దీపాలు వెలిగించిన ఎంపీ

### మల్లన్నను దర్శనం చేసుకున్న ఎంపీ డా.బైరెడ్డి శబరి





**శ్రీశైలం, నవంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో శనివారం తెల్లవారుజామున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. కార్తీక మాసం కావడంతో ఎంపీ శబరి శ్రీశైలం ఆలయ ప్రాంగాణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీశైలంలోని శనగల బసవన్న (నంది విగ్రహం) చెవిలో తమ కోరికలు తెలుపుకుంటే నెరవేరుతాయన్న నమ్మకంతో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధి చెందేలా దీవించాలని శనగల బసవన్న చెవిలో ఎంపీ శబరి చెప్పుకున్నట్లు చెప్పారు. స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ అధికారులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో శేష వస్త్రంతో సన్మానం చేసి, స్వామి అమ్మవార్ల పటం, అభిషేకం లడ్డు అందించి ఆశీర్వదించారు.

## వాల్మీకి బోయ సంఘ పునరుద్ధరణ

### వాల్మీకి బోయ కమిటీ సభ్యులు నాగినేని గోవింద్



**రామసముద్రం, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రామసముద్రం మండల కేంద్రంలోని వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద శనివారం రాష్ట్ర వాల్మీకి బోయ సంఘ కోర్ కమిటీ సభ్యులు నాగినేని గోవింద్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన మదనపల్లిలోని దేశాయ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న వాల్మీకి బోయ సంఘ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు నాగినేని గోవింద్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లికార్జున,అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు,కొత్తూరి చిన్న రెడ్డప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మనపల్లి లక్ష్మన్న,అధికార ప్రతినిధి కోటికి శేఖర,కార్యదర్శి మేకల లక్ష్మీనారాయణ, రామసముద్రం మండల ఉపాధ్యక్షులు కదిరప్ప, తలారి సుబ్రహ్మణ్యం, బోయ వీధి రమణ, శ్రీనివాసులు, విజయ్ కుమార్,పవన్ కుమార్, కృష్ణమూర్తి,కొత్తూరు చంద్ర, గంగప్ప, సీసీ వెంకటరమణ,కె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు సహకరించండి.. అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తాం

- సంక్షేమ ఫలాల కోసమే ఇంటింటి సర్వే
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**సంగారెడ్డి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అతిపెద్ద సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించింది. ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించడానికి అర్హులైన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సమగ్ర కులగణన సర్వే చేపట్టేందుకు. శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు దశ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన పథకాలు సేకరించి, అర్హులైన వారికి ప్రభుత్వం చేరేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉండవని తెలిపారు. సర్వేపై ప్రజల్లో ఎలాంటి అపోహాలు ఉండకుండా, సర్వే సిబ్బందికి సహకరించాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. సర్వేయర్లకు ప్రజల సందేహాలకు తగు సమాధానాలు ఇవ్వడానికి, సులభంగా సమాచార సేకరణ జరగడానికి తగిన సూచనలు అందించారు. సర్వే ప్రక్రియలో సేకరించిన గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ సర్వేలో ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పాల్గొనాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్వే ద్వారా సేకరించిన ఉపయోగించిన నిర్దిష్ట పథకాలకు మరింత కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నామని చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో సర్వే ప్రచారం కోసం హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సేకరించిన గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం స్ఫూర్తిదాయకమైన ఈ సర్వేను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**వరంగల్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయా పాల్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన జస్టిస్ కు ఆలయ ఈఓ కె శేషు భారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి దేవాలయ స్థలపురాణం వివరించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ఈఓ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఏసిపి, సిఐ తదితరులు పాల్గొన్నారు. శనివారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో మాజీ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎన్.శివశంకర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. తదుపరి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లు దర్శించుకున్నారు. అమ్మవారి పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. సాయంకాలం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజారామయ్యర్, కమీషనర్ హనుమంతు కొండిబా ఆదేశముల మేరకు కార్తీక మాసంలో ప్రతి రోజు నిర్వహించే సామూహిక సహస్ర దీపాలంకరణ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

# కురుమ కులానికి ఎలాంటి ఉప కులం లేదు

- బిసి-బి 11 గా నమోదు చేయించుకోవాలి
- కురుమ సంఘం జిల్లా నేత కోరె క్రిష్ణ



**వరంగల్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కులగణన సర్వే కు అధికారులు మీ ఇంటికి వచ్చినప్పుడు కురుమ కులస్తులు అప్రమత్తంగా ఉండి తమ కులము ఇతర వివరాలను చాలా జాగ్రత్తగా నమోదు చేయించుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కురుమ సంఘం నేత కోరె క్రిష్ణ తెలిపారు. ఫారంలోని కాలం నెంబరు 6 లో బీసీ- బీ కురుమ సామాజిక వర్గం కోడ్ 3 అని రాయించాలని కోరారు. మీరు కురువ, మాదాసి కురువ, మాదారి కురువ అయితే ఎస్సీ కోడ్ 1 అని చెప్పాలని సూచించారు. సర్వే కాలం నెంబరు 7 లో కులం పేరు, కురుమ బీసీ- బీ అని గ్రూపు నెం 11 అని నమోదు చేయించాలని కోరారు. బిసి - బి 11 గా మనకు బీసీల్లో గుర్తింపు ఉంది కనుక దానిని సరిగా దగ్గరుండి నమోదు చేయించుకోవాలని ఏమరు పాటున ఉంటే యాదవ అని నమోదు చేసే ప్రమాదం ఉందని కోరె క్రిష్ణ కోరారు. క్యాస్ట్ కోడ్ 67 అని చెప్పాలని, బిసి–బి 11 గా పరిగణించ బడుతుందో లేదో ఎన్యూమరేటర్ తో క్రాస్ చెక్ చేసుకోవాలని కురుమలను కోరె క్రిష్ణ కోరారు. మన కురుమ కులానికి ఏ ఉప కులం లేదని తెలిపారు. మనకు డైరెక్ట్ బిసి–బి కురుమ 11 గా నేరుగా గుర్తింపు ఉందన్నారు. కురుమ కులస్తులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లుకు సహకరించి కురుమ కులమని వివరాలు అందచేయాలని కోరారు. ఈ సర్వే ద్వారా వచ్చే కులగణనతో రాష్ట్రంలో ఉన్న కురుమల బలమైన శక్తి, ఐక్యత ఏంటో తెలుస్తుందన్నారు. సమగ్ర కుల నమోదుతో మనకు, భవిష్యత్ తరాల వారికి మేలు చేసిన వారమవుతామని కోరే కృష్ణ తెలిపారు.

# బిసి జర్నలిస్ట్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ




**హైదరాబాద్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులలో బిసి జర్నలిస్టుల సంఖ్యనే ఎక్కువ అని జేఏసీ ప్రతినిధులు , కొత్త లక్ష్మణ్ పటేల్, మేకల కృష్ణ యాదవ్, అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ జర్నలిస్టుల మీద రోజు రోజుకు పెరుగుతున్న దాడులు కలవర పెడుతున్నాయని తెలిపారు. అలాగే బీసీ జర్నలిస్టుల సంక్షేమం గాలికి వదిలేసిన ప్రభుత్వాలను మేలుకొలపాలని ఉద్దేశంతో ఈ జేఏసీ ని స్థాపించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ లోగోని ఆవిష్కరించారు. బీసీ జర్నలిస్టుల కోసం ఏర్పడిన ఈ జేఏసీ ప్రధానంగా 10 డిమాండ్లతో తమ హక్కుల సాధనకై ఉద్యమిస్తుందని అన్నారు. ప్రధానంగా బిసి కుల జర్నలిస్టు సంఘాల అసోసియేషన్ నుండి అక్రిడేషన్ కమిటీలో ఒకరు సభ్యులుగా ఉండటం, బీసీలు జర్నలిస్ట్ లు నడిపే పత్రికకు రేటు కార్డు మరియు ఛానల్ కు అక్రెడిటేషన్ మంజూరు చేయడం, బీసీ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి,బీసీ జర్నలిస్టుల పిల్లల కోసం హైదరాబాదులో ప్రత్యేక హాస్టల్ నిర్మించడం కోసం కృషి చేయాలి. హైదరాబాదులో బీసీ జర్నలిస్టుల పిల్లలకు శిక్షణ ఉద్యోగాలు కోసం నియామకాల కోసం కృషి చేయాలి.బీసీ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కల్పించడం.బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫీస్ ఏర్పాటుకు స్థలం కానీ ప్రభుత్వ భవన కాని కేటాయించాలి.ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బీసీ అసోసియేషన్ సభ్యత్వం తీసుకోవడానికి కృషి చేయాలి.బీసీ జర్నలిస్టు ప్రభుత్వ పరంగా ఇంటి స్థలం కేటాయించాలి కృషి చేయాలి.బీసీ జర్నలిస్టు ప్రతి స్కూల్ కాలేజీలో 50% ఫీజు రాయితీ కల్పించడం కృషి చేయాలి.ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టుల సంఘాల జేఏసీ ప్రతినిధులు నీలకంఠం ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, నరసింహా రావు ముదిరాజ్, రాజేష్, బొమ్మ అమరేందర్, డాక్టర్స్ రామ్మూర్తి పటేల్, మూదం శంకర్ పటేల్, చిలుకూరి హరిప్రసాద్, వెంకట్ దాదే తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్నదానం

### ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి



**రాయచోటి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** వీరబల్లె మండలం వీరబల్లె గ్రామపంచాయతీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల లాగే ఈనెల కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పీఎం ఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 9వ తేదీ 10వ తేదీ ప్రత్యేక నిపుణులైన డాక్టర్లచే వైద్యపరీక్షల నిమిత్తం హాస్పటల్ కు అన్ని గ్రామాల నుంచి వచ్చు గర్భిణీ మహిళలకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం శుభ సంతోషం గత మూడు సంవత్సరాల నుండి మండల వ్యాప్తంగా ఉన్న గర్భిణీ మహిళలకు పరీక్షలు నిమిత్తం వచ్చు ప్రతి గర్భిణీ మహిళకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేసిన వీరబల్లె వైద్యాధికారిణి డాక్టర్ మనీషా. ఈ కార్యక్రమంలో వీరబల్లె వైద్యాధికారిణి డాక్టర్ మనీషా సిహెచ్వో సుధాకర్ సూపర్వైజర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, ఇతర గ్రామాల వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, సహాయకులు పాల్గొన్నారు.



బాగ్ అంబర్ పేట్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు వీధిలో నూతనంగా వేస్తున్న డ్రైనేజీ పైపు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ పద్మ. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అసిస్టెంట్ ఇంజనీర్ మహమ్మద్ మజీద్ వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ టిఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్ మహేష్ బాలాజీ స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, నవంబర్ 9 (నిఘా న్యూస్):*

## రక్షణ కోసమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్: ఎస్ఐ సంధ్య



**మధిర, నవంబర్ 9 (నిఘా న్యూస్):** వివక్షత, వేధింపుల నుంచి రక్షణ పొందేందుకే ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని రూపొందించినట్లు మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు. ఈ చట్టంపై సంపూర్ణ అవగాహన చేసుకొని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. శుక్రవారం మండల పరిధి రాయపట్నం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం–1989 పై పోలీసులు అవగాహనా సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.సుమారు 35 ఏళ్ల క్రితం ఈ చట్టాలు అమల్లోకి వచ్చినప్పటికీ, దీనిపై చాలామందికి ఇప్పటికీ అవగాహన లేదని చెప్పారు.ఎస్సి,ఎస్టిల సంరక్షణ కోసం చేసిన ఈ చట్టంవల్ల ఎంతోమందికి ప్రయోజనం చేకూరిందని, వారి హక్కులు పరిరక్షించ బద్దాయని చెప్పారు. ఇప్పటికీ పలు చోట్ల అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయితే బాధితులకు పరిహారం అందిస్తారని తదితర అంశాలను వివరించారు. ఈ సదస్సులో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు.. కేకు ముక్కల్లా ప్రాజెక్టులు

### ప్రాజెక్టుల్లో భారీగా అవినీతి

### మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్, నవంబర్ 9 (నిఘా న్యూస్):** నారాయణపేట.. కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు అప్పగించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లిఫ్ట్ ద్వారా రేవంత్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా పంచారు. ఎల్ అండ్ టీ, ఎన్‌సీసీ(నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ) లాంటి కంపెనీలను కాదని ఎక్కువ కోట్ చేసిన మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలా కట్టబెడుతారు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టాల్సింది పోయి మేఘాకే ఈ ప్రాజెక్టును గిఫ్ట్‌గా ఇచ్చారు. కాంగ్రెస్ ఖజానా నింపుకునేందుకు తెలంగాణను ఏటీఎంగా వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ. 4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అయితే మొదట టెక్నికల్ బిడ్స్ తెరిచి నిర్మాణ సంస్థల అర్హతలు, సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు. ఎల్ అండ్ టీ, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనర్హతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ప్రైస్ బిడ్స్ తెరవగా మిగిలిన రెండు సంస్థలు ఒక్కో ప్యాకేజీ దక్కించుకున్నాయి. మొదటి ప్యాకేజీ కింద రూ. 1,134.62 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.9 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్–1గా నిలిచింది. 4.85 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్–2గా నిలిచింది. రెండో ప్యాకేజీ కింద రూ. 1,126.85 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.95 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్–1గా, 4.80 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్–2గా నిలిచాయి.

## సర్వేకు సహకరించండి
## అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తాం
### సంక్షేమ ఫలాల కోసమే ఇంటింటి సర్వే
### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**సంగారెడ్డి, నవంబర్ 9(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అతిపెద్ద సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించింది. ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించడానికి అర్హులైన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సమగ్ర కులగణన సర్వే చేపట్టేందుకు. శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు దశ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన పథకాలు సేకరించి, అర్హులైన వారికి ప్రభుత్వం చేరేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉండవని తెలిపారు. సర్వేపై ప్రజల్లో ఎలాంటి అపోహలు ఉండకుండా, సర్వే సిబ్బందికి సహకరించాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. సర్వేయర్లకు ప్రజల సందేహాలకు తగు సమాధానాలు ఇవ్వడానికి, సులభంగా సమాచార సేకరణ జరగడానికి తగిన సూచనలు అందించారు. సర్వే ప్రక్రియలో సేకరించిన గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్య%శీ% కావాలని సూచించారు. ఈ సర్వేలో ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పాల్గొనాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్వే ద్వారా సేకరించిన ఉపయోగించిన నిర్దిష్ట పథకాలకు మరింత కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నామని చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో సర్వే ప్రచారం కోసం హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సేకరించిన గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం స్ఫూర్తిదాయకమైన ఈ సర్వేను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలక్టర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాకెట్ పాలు నాణ్యమైనవి కావు
### మేలు జాతి పశు సంపదను పెంచాలి
### నాణ్యమైన పాలనే వాడాలి
### మండల పశు వైద్యులు డా. ముస్తాక్ ఆలీ



**కంగ్టి, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రైతులు మేలుజాతి పశు సంపద పెంపు కోసం కృషి చేయాలని తద్వారా వారి కుటుంబానికే కాకుండా సమాజానికి మేలైన పాలను అందించే బాధ్యత మనపై ఉందని కంగ్టి మండల పశు వైద్యఅధికారి డా ముస్తాక్ అలి అన్నారు. శనివారం జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో బోర్గి గోపాల మిత్ర పరిధిలోని జీరిగి తండాలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన రైతులతో మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పాడి పశువులు తగ్గడంతో మనం రోజు వాడుతున్న పాకెట్ పాలు నాణ్యవంతం కావని అవి కల్తీ పాలు వాటి వల్ల ఆరోగ్యానికి హాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. ముస్తాక్ గోపాల మిత్ర సూపర్ వైజర్ ఏ. తుక్కా రెడ్డి వీ ఏ సూర్యకాంత్ గోపాల మిత్రలు షేక్ మోహినొద్దీన్ జాదవ్ మోహన్ రాజేందర్ అలీమ్ సుమంత్ పాడి రైతులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు



**అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 9(నిఘా న్యూస్):** భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసిన సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పారమాకుల జంగన్న, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ,ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.

## తెలుగు గడ్డ నుండి...
# మత రాజకీయాలను తరిమి కొట్టండి

- డిసెంబరు 4న విజయవాడలో ప్రజాహక్కుల సభ
- ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**శ్రీకాకుళం, నవంబరు 9 (నిఘా న్యూస్):** డిసెంబరు 4వ తేదీన విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభను జయప్రదం చేయాలని కామ్రేడ్ వి.శంకర్ కోరారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీరఘట్టంలోని శ్రీ కోదండరామ కళ్యాణ మండపంలో జిల్లా విస్తృత కార్యకర్తల సమావేశం జరిగింది. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పెదరపు భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామ్రేడ్ వి.శంకర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలు ద్వారా ఆదివాసీలను తమ భూముల నుంచి జీవనాధారం నుంచి దూరం చేసి, పట్టణ ప్రాంతాలకు రోజు కూలీలుగా వలస పోయే దుస్థితిని రుద్దుతున్నాయని ఆయన అన్నారు. మారుమూల పల్లె ప్రజల్లోకి మత రాజకీయాలను తీసుకొచ్చి ప్రజల దైనందిన సమస్యల నుండి పక్కదారి పట్టించే బిజెపి మతోన్మాద రాజకీయాలకు తెలుగుదేశం జనసేన వంత పాడుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రజా పోరాటాలనే ప్రతిపక్షంగా నిలిపి తెలుగు నేల నుండి మత రాజకీయాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.బంగార్రావు మాట్లాడుతూ ఓట్ల కోసం కొన్ని ప్రజాకర్షక పథకాలను ప్రకటించి, ఇప్పుడు వాటి అమలు ఊసే ఎత్తడం లేదనీ, కాబట్టి ప్రజలే కేవలం సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ప్రజలకు, మనకు కావలసిన నిజమైన డిమాండ్లను పోరాడు సాధించుకోవాలని అన్నారు. రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కిరణ్, వాసుదేవరావులు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య వ్యవస్థ విద్య వ్యవస్థ నానాటికి ప్రైవేట్ పరం అవుతున్నాయని ఆ రంగాలలో ప్రభుత్వ కేటాయింపులు పెంచి ప్రజలకు ఉచిత వైద్యం విద్య అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా లీడింగ్ టీం కార్యదర్శి కామ్రేడ్ భాస్కరరావు మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసి ప్రజల భూములకు రక్షణ లేకుండా పోయిందనీ, గత గత 80 సంవత్సరాల నుంచి సాగులో ఉన్న గిరిజన రైతులకు కూడా పట్టాలు ఇవ్వడం లేదని అవి సాధించుకోవడం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భూమిలేని గిరిజన ప్రజలకు రెండు హెక్టార్ల భూమిని ప్రభుత్వం పంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో డిసెంబర్ 4వ తేదీన విజయవాడలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ తలపెట్టిన ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడింగ్ టీం నాయకులు బి నాగేశ్వరరావు, ఆదినారాయణ, కే శ్రీనివాసరావు, పి జయరాం, జి శుక్రు, చిన్నతల్లి, డి సూర్యకళ, ఏ రామస్వామి, బి. పున్నయ్య పి కామేశ్వరరావు వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత న్యాయం అందించడమే లక్ష్యం




- విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం
- జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు

**శ్రీకాకుళం, నవంబర్ 9 (నిఘా న్యూస్):** విద్యార్థినీ, విద్యార్థులకు చట్టలపై అవగాహనా అవసరమని జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడు చిలకపాలెం శివాని ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలను, కార్యక్రమాలను వివరించారు. ఉచిత న్యాయం, సమన్యాయం త్వరితగతిన పేదలకు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట, పలాస జూనియర్ సివిల్ జడ్జు ఎ రాము, యు.మాధురి జి.ఇందిరప్రసాద్, ప్యానెల్ అద్వకేట్, శివాని కళాశాల ప్రిన్సిపల్ వై . శ్రీనివాస రావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పదాగిన.. లారీ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్
### తాగిన మైకంలో ఇండ్ల మధ్యలోకి లారీ



**మధిర, నవంబర్ 9(నిఘా న్యూస్):** పట్టపగలే తప్ప తాగిన ఓ లారీ డ్రైవర్ ఎదురుగా ఉన్న వాహనాలను డ్యాష్ ఇస్తూ వాహనదారును ఇటు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన శనివారం ఖమ్మం జిల్లా మధిరలో జరిగింది. వివరాల్లోకెళ్తే కోటమర్తి సురేష్ అనే లారీడ్రైవర్ ఏపీ 39యుఎఫ్ 7127 లారీతో వైరా వైపు నుండి మధిర మీదుగా ఆంధ్ర కి వెళ్లే క్రమంలో మద్యం మత్తులో ఉన్న లారీడ్రైవర్ మధిర ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో వేగంగా వచ్చి కొన్ని వాహనాలను ఢీ కొట్టాడు దీంతో వాహనదారులు లారీడ్రైవర్ సురేష్ కి దేహశుద్ధి చేశారు. ఓ లారీడ్రైవర్ తాగి లారీని నిర్లక్ష్యంగా నడుపుతున్నాడు అనే సమాచారం అందటంతో పోలీసులు లారీని మధిర అంబేద్కర్ సెంటర్ ఏరియాలో ఆపాలనే ప్రయత్నం చేశారు. మద్యం మత్తులో ఉన్న లారీడ్రైవర్ సురేష్ పోలీసు వాహనాలను కూడా ఢీ కొట్టే ప్రయత్నం చేశాడు. అక్కడనుండి అతివేగంగా లారీని దెందుకూరు, ఖమ్మంపాడు గ్రామంలో ఇండ్ల మధ్య చిన్న చిన్న గొందుల్లోకి లారీని తీసుకొచ్చాడు. వేగంగా వస్తున్న లారీని చూసి రోడ్ల మీద ఉన్న జనం పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. దెందుకూరు ఖమ్మంపాడు మధ్య ఓ కారుని డ్యాష్ ఇచ్చాడు. దెందుకూరు ఖమ్మంపాడు గ్రామాలకు చెందిన యువకులు మోటార్ సైకళ్ళతో లారీని వెంబడించారు. పోలీసులు కానిస్టేబుల్ శివ, మల్లికార్జున్ లారీకి ఎదురుగా వచ్చి వాహనాన్ని అడ్డుపెట్టి లారీని ఆపివేశారు అక్కడికి చేరుకున్న స్థానికులు లారీడ్రైవర్ ని కొట్టేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుపడి లారీని లారీ డ్రైవర్ సురేష్ ని మధిర రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తాగిన మత్తులో వారిని అతివేగంగా నడపడంతో మధిర పట్టణంలో, దెందుకూరు, ఖమ్మంపాడు గ్రామాల్లో ఒకరికి గాయాలు కాగా కొన్ని వాహనాలు దెబ్బతిన్నట్లు సమాచారం.

## తగ్గిన ఆర్టీసీ బస్సుల అద్దె




**పటాన్‌చెరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** శబరిమల వెళ్ళు ప్రయాణీకులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త శబరి యాత్ర కి బస్సు బుక్ చేసి కొన్నచో ఒక గురుస్వామి కి,పది సంవత్సరాల లోపు ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంట వాళ్లకు, ఒక అటెండెంట్ కి ఉచిత ప్రయాణం కల్పించబడునని, వివాహ శుభకార్యాలకు, శబరి యాత్ర కు, విహారయాత్రలకు బస్సులు అద్దెకు తీసుకునే వారికి అద్దెరుసుమును 15 నుండి 20 శాతం తగ్గించిందని తెలిపారు. కిలోమీటరు ప్రకారం సూపర్ లగ్జరీ ధర రూ.65 నుండిరూ.59, రాజధాని ధర రూ.84 నుండి రూ.77 కు తగ్గించిందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ జనరల్ బస్ పాస్, ఎక్స్ప్రెస్, డీలక్స్, పుష్పక్ పాస్ వున్న ప్రయాణీకులు అట్టి పాస్ ను చూపించి ఏసీ బస్సుల్లో 10శాతం రాయితీని పొంద గలరని తెలిపారు. కావున ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులను కోరారు.

## పెద్దమ్మ ఆలయంలో చోరి



రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలో పెద్ద చెరువు వద్ద ఉన్న పెద్దమ్మ ఆలయంలో దొంగతనం జరిగిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఆలయంలో పెద్దమ్మతల్లి పుస్తే, మట్టెలు, హుండీలోని డబ్బులు దొంగలు ఎత్తుకెళ్లారని ఆలయ చైర్మన్ నీరటి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

– ముస్తాబాద్, నవంబర్ 9 (నిఘా న్యూస్):

## మల్లాపూర్‌లో ఎంఎంటిఎస్ స్టాప్ కోసం స్థల పరిశీలన
### మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు హర్షం



**మల్లాపూర్, నవంబర్ 9(నిఘా న్యూస్):** డిఎం కోఆర్డినేటర్ శ్రీనివాస్ మల్లాది ఆదేశాల మేరకు సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే డివిజన్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ డీకే సింహ ఆధ్వర్యంలో మల్లాపూర్ లో ఎమ్ ఎమ్ టి ఎస్ రైళ్ల టాప్ కోసం పరిశీలించారు. ఆగస్టు 12వ తేదీన మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, అన్నపూర్ణ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటార్ల శేఖర్ బాబు, కేశవరం కుమార్ లు దక్షిణ మధ్య రైల్వే డిఎం కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మల్లాదిని కలిసి వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే. అలాగే మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసి విన్నవించుకున్నారు. మల్లాపూర్, హెచ్ బి కాలనీ, నాచారం ప్రాంత వాసులకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ మల్లాది ఇటీవల జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో ఈ విషయమై ప్రస్తావించగా అందరూ అంగీకరించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం రైల్వే అధికారులు స్థల పరిశీలన చేశారు. మల్లాపూర్ లో ఎం ఎం టి ఎస్ రైళ్ల స్టాక్ కోసం స్థల పరిశీలన చేయడం పట్ల మల్లాపూర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సంత కోసం సంతకాల సేకరణ
### వేణుగోపాల స్వామి భూమి పరిరక్షణ సంత సమితి సభ్యులు




**పెబ్బేరు, నవంబర్ 9 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరులో విడుదల సంత స్థానంపై హైకోర్టు పట్టాదారులైన పూజారులకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో సంతస్థాలం కాపాడు కోవడం కోసం రెండు రోజుల క్రితం వేణుగోపాల స్వామి భూమి పరిరక్షణ సంత సమితి సభ్యులు కార్యచరణను ప్రకటించారు. అందులో భాగంగా సంత పరిరక్షణ సమితి సభ్యులు ఐక్యతతో ఉద్యమం చేసి సంత స్థలాన్ని కాపాడుకుందామని శనివారం పెబ్బేరు పట్టణ మరియు మండల ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంత పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ ఐక్యతతో ఉద్యమం చేసి సంత స్థలాన్ని కాపాడుకుంటామని అలాగే ఉన్నతాధికారులకు కూడా వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంత పరిరక్షణ కమిటీ సభ్యులు గోల్డ్ బాలస్వామి,గోల్డ్ సహదేవుడు,దయాకర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ సిటీ లో గంజాయి తోట



**విశాఖపట్నం, నవంబర్ 9(నిఘా న్యూస్):** విశాఖ నగరంలో గంజాయి పంట కలకలం రేపింది. కేజీహెచ్ లేడీస్ హాస్టల్ వెనుక ప్రాంతంలో కొంతమంది యువకులు గుట్టు చప్పుడు కాకుండా గంజాయి పండిస్తున్నారు. గంజాయి పంటను పండిస్తున్న ఐదు మంది ముఠా సభలో ఒకరు మైనర్ ఉండగా మిగతా నలుగురు 20 ఏళ్ల లోపు వారే ఉండడంతో షాక్ తిన్నారు. వారిలో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు

# శ్రీశైలంలో స్థానికేతరులను బదిలీ చేయండి

- స్థానిక అర్చకులు, వేద పండితులకే ఉద్యోగ, ఉపాధి కల్పించాలి
- సీఎంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి



**శ్రీశైలం, నవంబర్ 9 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత రెండవ ఆధ్యాత్మిక ఆలయంగా విరాజిల్లుతూ, ప్రముఖ శైవక్షేత్రంగా, అష్టాదశ పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీశైలం దేవస్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేద పండితులను మాత్రమే కొనసాగించి, తెలంగాణ, తమిళనాడు, కోస్తాంధ్ర అర్చకులు, వేద పండితులను బదిలీ చేయాలని, ఆ ఖాళీ స్థానంలో రాయలసీమ రీజన్‌కు చెందిన అర్చకులు, వేదపండితుల తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి శనివారం శ్రీశైలంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం దేవాలయ పరిధిలో మొత్తం 63 మంది అర్చకులు, వేద పండితులు ఉద్యోగం చేస్తుండగా, స్థానికేతరులు 42 మంది కాగా, స్థానిక రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితులు కేవలం 21 మంది మాత్రమే ఉద్యోగం చేస్తున్నారని ఆమె ముఖ్యమంత్రికి వినతి పత్రం ద్వారా వివరించారు. తెలంగాణ ప్రాంతం నుంచి 19 మంది, తమిళనాడు నాడు ప్రాంతం నుంచి ఒకరు, కోస్తాంధ్ర ప్రాంతం నుంచి 16 మంది , స్థానిక రాయలసీమ ప్రాంతం నుంచి కేవలం 21 మంది ఇలా మొత్తం 63 అర్చకులు, వేద పండితులు శ్రీశైలం దేవస్థానంలో ఉద్యోగం చేస్తున్నారని వివరించారు. ఇతర ప్రాంతం వారి వల్ల స్థానిక రాయలసీమ రీజన్ అర్చకులు, వేద పండితులకు అన్యాయం జరుగుతుందని, శ్రీశైలం దేవస్థానంలో స్థానిక రాయలసీమ అర్చకులు, వేద పండితులకే ఉద్యోగం కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com